క్లుప్తంగా

బోర్డుల తొలగింపు



వాజేడు: ఎన్నికల కోడ్ రావడంతో గ్రామ పంచాయతీల సిబ్బంది ప్రభుత్వ పథకాలకు సంబంధించిన బోర్డులు, నాయకుల ఫొటోలు, పార్టీ జెండాలను, ఫ్లెక్సీలను తొలగించారు. సోమవారం మండల కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ప్రధాన మంత్రి, సీఎం ఉన్న ఫొటోలకు సంబంధించిన బోర్డులను తీసివేశారు. ఆయా పార్టీలకు సంబంధించిన పార్టీల జెండాలను తొలగించారు.

కుమ్మరులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కన్నాయిగూడెం: రాష్ట్రంలో మూడు శాతం ఉన్న కుమ్మరి కుల సామాజిక వర్గానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని మండలానికి చెందిన కల్వచర్ల భిక్షపతి అన్నారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని కులాల ప్రజలతో సహజీవనం చేస్తూ మట్టి పాత్రలు చేస్తూ కులవృత్తులతో జీవనం సాగిస్తున్నామన్నారు. ప్రభుత్వం రూ.1000 కోట్ల నిధులు ఇచ్చి అభివృద్ధి చేయాలని కోరారు.

ఎంపీడీఓకు సన్మానం

మల్హర్: మండలంలోని తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్యామ్‌సుందర్‌ను సోమవారం కారోబార్లు సన్మానించారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు కారోబార్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీఓ విక్రమ్‌కుమార్, కారోబార్ సంఘం మండల అధ్యక్షుడు కసుకుల శ్రీకాంత్, గౌరవ అధ్యక్షుడు అజ్మత్ అలీ, ప్రధాన కార్యదర్శి నార శేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, బాపు, తిరుపతి పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన బీజేపీ నేతలు

టేకుమట్ల: ఇటీవల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన గోగికారి ప్రసాద్‌ను సోమవారం బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బట్టల మొగిళి, దావు రఘు, పెరుమాండ్ల భిక్షపతి, పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

మహాముత్తారం: మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ కార్యాలయంలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు విద్యుత్ సబ్ ఇంజనీర్ కొమురయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో లో ఓల్టేజీ హెచ్చు తగ్గులు, ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, నూతన సర్వీస్ మంజూర్ తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. సమావేశానికి టీఎస్ ఎన్‌పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఫిర్యాదులను వినియోగదారులు రాత పూర్వకంగా ఈ సదస్సులో అందజేయాలని సూచించారు. సదస్సు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని తెలిపారు.

ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

టేకుమట్ల: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్‌రెడ్డికి రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంపికైన సందర్భంగా సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట నాయకులు బండ శ్రీకాంత్, నరేష్, చిరంజీవి ఉన్నారు.

పరామర్శ



టేకుమట్ల: మండలంలోని ఎంపేడు గ్రామానికి చెందిన అడ్డూరి కార్తీక్ ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సోమవారం ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు.

ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

ఏటూరునాగారం : పదో తరగతి పరీక్షలు తొలిరోజు ఆయా మండలాల్లో సోమవారం ప్రశాంతంగా జరిగాయి. పరీక్ష ప్రారంభానికి గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. అధికారులు అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీబందోబస్తు ఏర్పాటు చేశారు. ఏటూరునాగారం మండలంలో 8 ఉన్నత పాఠశాలలు ఉండగా కన్నాయిగూడెం మండలంలో 4 ఉన్నత పాఠశాలలు ఉన్నా యి. మొత్తం 12 పాఠశాలలకు మండలంలో మూ డు కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ పాఠశాలలో రెండు పరీక్ష కేంద్రాలు తెలంగాణ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఒకటి ఏర్పాటు చేశా రు. మూడు సెంటర్లలో మొత్తం 437 మంది విద్యార్థులు రాయాల్సి ఉండగా 435 మంది పరీక్షలకు హా జరయ్యారు. పరీక్ష కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి, సమగ్ర సర్వశిక్ష జాయింట్ డైరెక్టర్ రాజేష్ సందర్శించారు.

వెంకటాపురం(కె) : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల, చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో సోమవారం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పరీక్షా కేంద్రాల్లో ఆలుబాల జిల్లా పరిషత్ పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాల, చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల, లక్ష్మీనగరం బాలుర ఆశ్రమ పాఠశాల, వెంకటాపురం జిల్లా పరిషత్ పాఠశాలల నుంచి 258 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా ఒక్క విద్యార్థి గైర్హాజర్ అయ్యాడు.

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన సీఐ

గోవిందరావుపేట: మండల పరిధిలోని పస్రా జిల్లా పరిషత్ హైస్కూల్, గోవిందరావుపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను పస్రా సీఐ శంకర్, ఎస్సై కమలాకర్ తనిఖీ చేశారు.



ఏటూరునాగారం : విద్యార్థులను తనిఖీ చేస్తున్న పోలీసు సిబ్బంది



వెంకటాపురం(ఎం): పరీక్ష కేంద్రం వద్ద గుమిగూడిన విద్యార్థులు, తల్లిదండ్రులు

విధులు నిర్వర్తిస్తున్న అధికారుల ద్వారా పరీక్ష జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. సీఐ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి మాస్ కాపీయింగ్ పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని అవసరమైన చర్యలు పోలీస్ శాఖ తీసుకుందన్నారు.

వాజేడు: మండల పరిధిలోని పేరూరు బాలుర ఆశ్రమ పాఠశాల, పెద్ద గొల్లగూడెం బాలికల ఆశ్రమ పాఠశాల, ధర్మవరం, వాజేడు ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలల నుంచి 129 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 72 మంది విద్యార్థినులు కాగా 57 మంది విద్యార్థులు పరీక్ష రాశారు.



వెంకటాపురం(కె) : పరీక్ష కేంద్రానికి వచ్చిన విద్యార్థినులను తనిఖీ చేస్తున్న సిబ్బంది



వాజేడు: విద్యార్థులను తనిఖీ చేస్తున్న పాఠశాల సిబ్బంది



గోవిందరావుపేట : పస్రా హైస్కూల్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్సై

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

వాజేడు: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకటేశ్వర్‌రావు సూచించారు. మండల పరిధిలోని ఇప్పగూడెంలో సోమవార ఎస్సై ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ యువత గంజాయి, గుడుంబా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని, బాల్య వివాహాలు, చిన్న వయస్సులో ప్రేమపేరుతో బంగారం లాంటి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని తెలిపి ఆన్‌లైన్ మోసాలపై వివరించారు. ప్రభుత్వ నిషేధిత విప్లవ సంఘాలకు, పార్టీలకు సహకరించొవద్దని వాటికి సంబంధించిన వ్యక్తులు ఎవరైనా గ్రామంలోకి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఫోక్సో చట్టం, మరికొన్ని చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై

గుడుంబా పట్టివేత

చిట్యాల: మండలంలోని పాశిగడ్డ తండాకు చెందిన లావుడ్యా బుజ్జమ్మ అక్రమంగా గుడుంబాను విక్రయిస్తుండగా సమాచారం మేరకు పట్టుకున్నట్లు ఎస్సై ఎండీ.శాఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాశిగడ్డతండాలో పోలీసులు తనిఖీలు చేస్తుండగా బుజ్జమ్మ తన ఇంటివద్ద 10 లీటర్ల గుడుంబాను తయారు చేసి అదే గ్రామంలో ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు పేర్కొన్నారు. గుడంబాను స్వాధీనం చేసుకుని ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ అక్రమంగా గుడుంబా తయారు చేసినా, అమ్మినా కఠినంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది యాకయ్య, నవీన్, అస్లామ్, మమత, పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే రక్తహీనతకు చెక్

ములుగు రూరల్: పౌష్టికాహారంతోనే రక్తహీనత తగ్గుతుందని సీడీపీఓ స్వాతి అన్నారు. సోమవారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అబ్బాపూర్, శ్రీరాములపల్లి గ్రామాల్లో గర్భిణులు, బాలింతలకు చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమె అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిరుధాన్యాలను గుడ్లు, ఆకుకూరలతో కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీల సూపర్‌వైజర్లు సరస్వతి, రాణి, సంధ్య, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించే ఆహారం పోషక విలువలతో కూడిందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆఫ్రిన్ అన్నారు. మండంలోని ఎక్కెల అంగన్‌వాడీ సెంటర్‌లో సోమవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నపిల్లలకి సాఫ్ట్‌టాయ్స్, ఈసీసీ మెటీరియల్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అన్నపూర్ణ, సుధా, శ్రీలత, రజనీ, ఏఎన్‌ఎంలు, మహిళలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన సదస్సు అంగన్‌వాడీ టీచర్స్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాహారం తీసుకోవటం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచ ర్లు వసంత, భవాని, లలిత కుమారి పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

రేగొండ (కొత్తపల్లిగోరి): గర్భిణులు, బాలింతలు పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటేనే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. పోషణపక్వాడ కార్యక్రమంలో భాగంగా సోమవారం కొత్తపల్లిగోరిలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలు, పోషకాహార పదార్థాలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలతో తయారు చేసే వంటకాలు తినడం అలవాటు చేసుకోవాలని, స్థానికంగా లభించే తాజా కూరగాయలు, ఆకుకూరల్లో సైతం అనేక పోషకాలుంటాయని వివరించారు. శిశువుకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరమని, ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు పట్టించాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అస్మా, ఏఎన్‌ఎం అనసూయ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



ఏటూరునాగారం : పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం

టేకుమట్ల: మండలంలోని రామకిష్టాపూర్(టి) అంగన్‌వాడీ కేంద్రం 1, 2లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజన అధ్యక్షతన అంగన్‌వాడీ టీచర్లు వనిత, స్వరూప ఆధ్వర్యంలో పోషణ పక్వాడలో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



రేగొండ : సీమంతం చేయిస్తున్న సూపర్‌వైజర్ రమాదేవి



కాళేశ్వరం: అన్నప్రాసన చేస్తున్న సీడీపీఓ రాధిక

మహదేవపూర్: మండలంలోని రాపల్లికోటలో పోషణ పక్వాడ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సూపర్‌వైజర్ రమాదేవి హాజరై మాట్లాడుతూ ఈ నెల 9 నుంచి 23 వరకు పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించినట్లు చెపఆపరు. కార్యక్రమంలో టీచర్ శ్రీదేవి, సమ్మక్క, ఆశ వర్కర్ తదితరులు

కాళేశ్వరం: కాళేశ్వరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం సీడీపీఓ రాధిక ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3–6 సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని అన్నారు. పిల్లల్లో పుట్టగానే ముర్రుపాలు తాగించాలని సూచించారు.

ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

ఏటూరునాగారం: మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా నన్ను గెలిపిస్తే పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి అంకిత భావంతో కృషి చేసి అభివృద్ధి చేసి చూపిస్తానని మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. సోమవారం ఆయన ఏటూరునాగారంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గతంలో పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు 163 జాతీయ రహదారిని మంజూరు చేయించానని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణంతో గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మాణం జరిగిందని అప్పటి నుంచి ఏటూరునాగారం గణనీయమైన రీతిలో అభివృద్ధి దిశలో పయనిస్తోందని అన్నారు. కార్యకర్తల మనోభావాలకు కట్టుబడి పని చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, అయూఖాన్, చిటమట రఘు, వా విలాల చిన్న ఎల్లయ్య, గుడ్ల దేవేందర్, సులేమాన్, ముక్కెర లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుందని మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్ అన్నారు. మండలంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీగా నన్ను గెలిపించాలని కోరారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి జరిగిందన్నారు. కమలాపురంలో బిల్ట్ కర్మాగారాన్ని తెరిపించడం కోసం ప్రభుత్వంతో మాట్లాడి తెరిపించడానికి కృషి చేస్తానని ప్రజలకు హామీఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మైట జయరాం రెడ్డి, కారుపోతుల నర్సయ్య, సోమయ్య, పల్లెపల్లి శివ ప్రసాద్,నాసిరెడ్డి సాంబశివరావు, వెంకటేశ్వర్లు, మల్లయ్య, భగవాన్ రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.



ఏటూరునాగారం: మాట్లాడుతున్న బలరాం నాయక్

ఎంపీఓపై దాడి అమానుషం



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న సిబ్బంది

గోవిందరావుపేట: నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓపై దాడి జరగడం అమానుషం అని స్థానిక ఎంపీఓ సాజిదాభేగం అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓపై జరిగిన దాడికి నిరసనగా సోమవారం స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జవహర్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీఓ సాజిదాబేగం మాట్లాడుతూ దాడి చేసిన ఎంపీపీపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్‌లో ఇలాంటిది పునారావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది ఇక్బాల్, ప్రసూన్న, పంచాయతీ కార్యదర్శులు సారయ్య, అశోక్, భారతి, శ్వేత, లలిత, శంకర్, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ



వాజేడు: కారును సోదా చేస్తున్న సీఐ, ఎస్సై



ములుగు రూరల్: తనిఖీ చేస్తున్న అధికారులు

వాజేడు : మండల పరిధిలోని జగన్నాథపురం జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై సోమవారం వెంకటాపురం(కె) సీఐ బండారి కుమార్, వాజేడు ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయడంతో పాటు బ్యాగులు, లగేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రయాణికుల చిరునామాలను అడిగి తెలుసుకున్నారు.

చెక్‌పోస్టుల ఏర్పాటు

ములుగు రూరల్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి సోమవారం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ములుగు ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ములుగు మండలం నుంచి వచ్చి వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పోలీసులు తనిఖీ చేసి పంపిస్తున్నారు.

రాధికకు ఎంపవర్డ్ ఉమెన్ అవార్డు



అవార్డు అందుకుంటున్న రాధిక

కాటారం : సేవ్ ద గర్ల్ చైల్డ్, ముందడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంపవర్డ్ ఉమెన్ అవార్డును మండలంలోని రేగులగూడేనికి చెందిన పులి రాధిక అందుకుంది. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా సాధికారిత –2024 అవార్డును సేవ్ ది గర్ల్ చైల్డ్ సంస్థ నిర్వాహకులు చంచల్‌గూడ జైలు సూపరింటెంట్ శివకుమార్‌గౌడ్, ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ చేతుల మీదుగా అందజేశారు. రాధిక కరోనా సమయంలో చేసిన సేవలతో పాటు ఆడపిల్ల చైతన్యం గూర్చి పాడిన పాటను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రాధికతో పాటు యూట్యూబ్ ఫేం గంగవ్వ, ఇతర రంగాల్లో రాణించిన మహిళలకు అవార్డులను అందజేశారు. అవార్డు అందుకోవడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

రేగొండ: మండలంలోని నాగుర్లపల్లి మాజీ సర్పంచ్ కుంట తిరుపతి, కనిపర్తికి చెందిన బల్గూరి కొనరావుతో పాటు మరో 50 మంది బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు పున్నం రవి, సూరం వీరేందర్, గూటోజ్ కిష్టయ్య, పట్టెం శంకర్, బండారి దేవేందర్, వినోద్‌కుమార్, సుదర్శన్, తిరుపతి, వీరబ్రహ్మం పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

రేగొండ : మండలంలోని చలివాగు నుంచి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. అనుమతులు లేకుండా పగలు, రాత్రి ట్రాక్టర్లలో ఇసుక రవాణా అవుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. మండలంలోని కనిపర్తి శివారులోని చలివాగు నుంచి ఇష్టారీతిన అనుమతులు లేకుండా ఇసుకను ట్రాక్టర్లలో అక్రమంగా తరలిస్తున్నారు. ట్రాక్టర్లలో కూలీల సహాయంతో పోస్తూ నిత్యం ఇసుకను తీసుకెళ్తున్నారు. కొన్ని నెలలుగా అక్రమ ఇసుక రవాణా దందా కొనసాగుతోంది. ఇసుక అక్రమ రవాణాతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక దందాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రహదారిపై ఇసుక కుప్ప

- చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం
- రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

కాళేశ్వరం: రెండు రోజుల కిందట మల్హర్ మండలం తాడిచర్ల క్వారీల నుంచి జీరో దందా సాగిస్తూ పట్టుబడ్డ టిప్పర్‌లు రోడ్డుపై ఇసుకను డంప్ చేసి ప రారైన విషయం తెలిసిందే. ఆ ఘటన మరువక ముందే మహదేవపూర్ మండలం కాళేశ్వరం సమీపంలోని జాతీయ రహదారి 353(సీ)రోడ్డుపైన గ్రావిటీకాల్వ సమీపంలో సోమవారం రాత్రి ఇసుక మాఫియాకు చెందిన ఓ టిప్పర్ ఎలాంటి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తూ తనిఖీలు జరుగుతున్నాయని భయపడి అన్‌లోడ్ చేసినట్లు సమాచారం. దీంతో కాళేశ్వరం పరిధిలో కూడా జీరో దందా సాగుతోందని తెలుస్తోంది. అధికారుల తనిఖీలు ఎక్కువగా ఉండడంతో గుట్టుచప్పుడు కాకుండా టిప్పర్ లోడు ఇసుకను రోడ్డుపక్కన అన్‌లోడ్ చేసి పరారైనట్లు తెలుస్తోంది. అధికారులు ఆ టిప్పర్ ఎవరిది.. ఏ క్వారీ నుంచి వచ్చిందో గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. టీఎస్‌ఎండీ అధికారులు మాత్రం మౌనం వీడడం లేదు. వారి కనుసన్నల్లోని అంతా జరుగుతున్నా కట్టడి చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. దీంతో జీరో దందాకు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. టీఎస్‌ఎండీసీ పీఓ స్థాయి అధికారి మాత్రం అంతా తెలిసినా గమ్మునుంటుండడం వెనుక మతలబు అర్థం కావడం లేదు. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నా చర్యలు కానరావడం లేదు. అలవాటుకు మరిగిన ఇసుక మాఫియాను నడ్డి విరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడంలో రెవెన్యూ, పోలీస్, ఆర్టీఏ, మైనింగ్‌తో పాటు సంబంధిత అధికారులు విఫలమయ్యారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



జనక్ ప్రసాద్‌ను కలిసిన నాయకులు



భూపాలపల్లి రూరల్: తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంపికైన ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్‌ను సోమవారం హైదరాబాద్‌లో భూపాలపల్లి ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య ఆధ్వర్యంలో యూనియన్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో యూనియన్ నాయకులు ధర్మపురి యూనియన్ మహిళా సెల్ అధ్యక్షురాలు శేషారత్నం, ఏరియా హాస్పిటల్ పిట్ సెక్రటరీ శశికళ ఉన్నారు.